**Publication / Language: Leader / Telegu**

**Headline: SPOT trading launched today**

**Edition: Vishakhapatnam**

**Date: 20th October, 2010**

**Coverage**

# నేడు స్పాట్ ట్రేడింగ్ ప్రారంభం

విశాఖపట్నం, అక్టోబర్ 19 (న్యూస్‌లీడర్): ముంబాయికి చెందిన రిద్ధిసిద్ధి బులియన్స్ లిమిటెడ్ తన 16వ శాఖను నగరంలో నేడు స్పాట్ ట్రేడింగ్‌ను ప్రారంభించింది. పూర్తి స్థాయిలో ఏర్పాటు చేసిన ఈ కేంద్రం ప్రారంభం సందర్భంగా నగరంలోని 'స్పాట్' వినియోగదారులకు 'గోల్డ్‌వీఎస్‌పిటి ప్లస్2' పేరుతో సరికొత్త కాంట్రాక్టును ప్రవేశపెట్టింది. దేశవ్యాప్తంగా ఇప్పటికే రిద్ధిసిద్ధికి ముంబయి, అహ్మదాబాద్, బెంగుళూరు, చెన్నై కోయంబత్తూర్, ఎర్నాకులం, హైదరాబాద్, ఇండోర్, పూనే, రాజ్‌కోట్, సూరత్, త్రిసూర్, త్రివేండ్రం, విజయవాడ మరియు కోల్‌కత్తాలో ఆన్‌లైన్ ట్రేడింగ్ శాఖలు ఉన్నాయి. ఈ సందర్భంగా రిద్ధిసిద్ధి మేనేజింగ్ డైరెక్టర్ పృథ్వీరాజ్ మాట్లాడుతూ, 'ఇతర రాష్ట్రాల్లోని తమ శాఖలకు లభించిన ఆదరణతో విశాఖపట్నంలో కూడా శాఖ ప్రారంభించాలని నిర్ణయించాం. ఈ అవకాశాన్ని నగరంలోని ఆభరణాల డీలర్లు సద్వినియోగం చేసుకుంటారని ఆశిస్తున్నాను,' అన్నారు. రిద్ధిసిద్ధి డైరెక్టర్ ముఖేష్ కొఠారి మాట్లాడుతూ, 'విశాఖపట్నంలో శాఖను ప్రారంభించడంతో 2011 నాటికి దేశంలో 25 నగరాలకు విస్తరించాలనే మా లక్ష్యానికి చేరువయ్యాం,' అన్నారు. పూర్తిస్థాయిలో సమగ్రంగా మరియు సమర్థవంతంగా, పారదర్శకంగా ఏర్పాటుచేసిన ఈ కేంద్రం ద్వారా బులియన్ మరియు జువెలరీ వర్తకులకు ఎంతగానో ఉపయోగపడుతుం దన్న ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని హైదరాబాద్ మరియు విజయవాడలోని రిద్ధిసిద్ధికి చెందిన రెండు శాఖల ద్వారా నవంబర్ 2009 నుండి అక్టోబర్ 2010 వరకు 24,775 కిలోల బంగారం ట్రేడింగ్ చేసింది. విశాఖపట్నంలో ఏర్పాటుచేసి ఈ సరికొత్త స్పాట్ ట్రేడింగ్ ద్వారా బంగారం మరియు ఆభరణాల వర్తకులకు విశేష సేవలు అందించేందుకు రిద్ధిసిద్ధి అన్ని ఏర్పాట్లు చేసిందన్నారు.